TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-130 | పేజీలు:-4 | మంగళవారం 21 - 04 - 2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM



## అమెరికాను నమ్మలేం

- రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు: ఇరాన్
- అమెరికా వైరుధ్యపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శ
- ఇరాన్ వాణిజ్య నౌకపై అమెరికా దాడి చేయడమే ఇందుకు నిదర్శనమన్న ఇరాన్
- అమెరికాపై నమ్మకం లోపించిందని, జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత అని స్పష్టం

అమెరికాతో జరగాల్సిన తదుపరి దశ చర్చల్లో పాల్గొనడంపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ సోమవారం స్పష్టం చేసింది. వాషింగ్టన్ నుంచి వైరుధ్యపూరిత చర్యలు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలోనే ఈ వైఖరి తీసుకున్నట్లు తెలిపింది. టెహ్రాన్‌లో సోమవారం జరిగిన - మిగతా 2 లో

## అమెరికాపై ప్రతీకారం తీర్చుకుంటామన్న ఇరాన్

- ఇరాన్‌కు చెందిన కార్గో నౌకను స్వాధీనం చేసుకున్న అమెరికా
- పాకిస్థాన్‌లో జరగాల్సిన శాంతి చర్చలకు హాజరుకాబోమని ప్రకటన
- అమెరికా చర్యపై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరిక
- రెండు రోజుల్లో ముగియనున్న కాల్పుల విరమణ ఒప్పందం
- ఒప్పందం కుదరకపోతే తీవ్ర పరిణామాలుంటాయని ట్రంప్ వార్నింగ్



కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగియడానికి కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉన్న వేళ అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. అమెరికా తమ కార్గో నౌకను స్వాధీనం చేసుకోవడంతో, పాకిస్థాన్‌లో జరగాల్సిన శాంతి చర్చల్లో పాల్గొనబోమని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ చర్యకు ప్రతీకారం తీర్చుకుంటామని తీవ్రంగా హెచ్చరించడంతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో - మిగతా 2 లో

## డీఎంకే నిర్ణయంతో దక్షిణాదికి

# తీరని నష్టం

### కోయంబత్తూరులో సీఎం చంద్రబాబు

- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు
- కోయంబత్తూరులో ఏపీ సీఎం చంద్రబాబు ప్రెస్ మీట్
- మహిళా, డీలిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించిన డీఎంకే, కాంగ్రెస్‌పై ఆగ్రహం
- ఇండియా కూటమి చర్యల వల్ల మహిళలు, దక్షిణాది రాష్ట్రాలు నష్టపోయాయని విమర్శ
- గతంలో ప్రగతిశీల రాష్ట్రమైన తమిళనాడు ఇప్పుడు ఆర్థికంగా వెనుకబడిందని వ్యాఖ్య
- తెలుగు గంగ తరహాలోనే గంగా-కావేరి నదుల అనుసంధానం జరగాలని ఆకాంక్ష



2లో

మహిళా రిజర్వేషన్ బిల్లు, డీ-లిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్, డీఎంకే సహా ఇండియా కూటమి పార్టీలు మహిళలను

### చాలాకాలంగా వేధిస్తున్న సమస్య పవన్‌కు జరిగిన సర్జరీ ఇదే!



- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజయవంతంగా సైనస్ సర్జరీ
- హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో ఎండోస్కోపిక్ విధానంలో చికిత్స
- పది రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన
- చాలా ఏళ్లుగా సైనస్, ఇతర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పవన్

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు శనివారం నాడు శస్త్రచికిత్స జరిగింది. శుక్రవారం అస్వస్థతకు గురవడంతో హైదరాబాద్, - మిగతా 2 లో


### జగన్ తీరు పాము తన గుడ్లను తానే తిన్నట్లుగా ఉంది



- అధికారం, డబ్బుల కోసం జగన్ ఎవరినైనా బలి చేస్తారన్న నిమ్మల
- ఆయనకు చెల్లైనా, తల్లైనా, బాబాయ్ అయినా ఒకటే అని విమర్శ
- ప్రజలు వైసీపీని రాజకీయాలకు దూరంగా పెట్టాలని పిలుపు

వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు - మిగతా 2 లో

### తిరుమలలో ఎండల ప్రభావం జర్మన్ షెడ్లు, చలువ పందిళ్లు ఏర్పాటు



- ఈ ఏడాది ఎండలు తీవ్ర ప్రభావం చూపుతాయని అంచనా
- సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ సౌకర్యాలు కల్పించేలా టీటీడీ చర్యలు
- చల్లటి పందిళ్లు, షెడ్లు ఏర్పాటు

వేసవి సెలవుల్లో తిరుమలకు భక్తులు కుటుంబంతో కలిసి పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ఈ నేపథ్యంలో తిరుమలలో వేసవి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ సౌకర్యాలు కల్పించేలా - మిగతా 2 లో

## ప్రధాని మోదీ పర్యటన వేళ భారీ అగ్నిప్రమాదం

- రాజస్థాన్ రిఫైనరీలో ఎగిసి పడుతున్న మంటలు..
- బలోత్రా జిల్లాలోని పచ్‌పద్ర రిఫైనరీ, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్
- ప్రధాని మోదీ ప్రారంభించడంకు కొన్ని గంటల ముందు భారీ అగ్ని ప్రమాదం సంభవించింది.
- 20 వరకు ఫైరింజన్ లు ఘటన స్థలంకు చేరుకున్నాయి.



2లో

శ్రేయస్ అయ్యర్ ఇంట్లో చాహల్ మాజీ భార్య..వాళ్లిద్దరి రిలేషన్ నిజమేనా? ఆ ఇంట్లో ఏం పని?ప్రధాని మోదీ పర్యటన వేళ భారీ అగ్నిప్రమాదం.. రాజస్థాన్ రిఫైనరీలో ఎగిసి

### సంస్కృతం భారతదేశానికి ఆత్మ



- ప్రజలు ఈ భాష నేర్చుకోవాలి మోహన్ భగవత్
- పుస్తకాలతో కాకుండా సంభాషణ ద్వారా భాష సులువుగా వస్తుందని వ్యాఖ్య
- సంస్కృతంపై ప్రజల దృక్పథంలో మార్పు రావడం సంతోషకరమన్న ఆర్ఎస్ఎస్ చీఫ్
- ఢిల్లీలో సంస్కృత భారతి కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవంలో మోహన్ భగవత్ ప్రసంగం

సంస్కృతం భారతదేశానికి ఆత్మ వంటిదని, దేశ సాంస్కృతిక, నాగరికత కొనసాగింపునకు ఇది అత్యంత కీలకమని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ఇవాళ ఢిల్లీలో సంస్కృత భారతి కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సంస్కృతాన్ని ఆధునిక - మిగతా 2 లో

## జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ నాకు తెలుసు


- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం
- పాపాల భైరవుడు అధికారంలోకి రావాలని జీవన్ రెడ్డి అంటున్నారని ఆగ్రహం
- 14 సార్లు బీఫామ్ ఇస్తే మోసం చేసి వెళ్లారని ఆగ్రహం



2లో

జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ తనకు తెలుసని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్

### బీఆర్ఎస్ పార్టీలో చేరగానే, జీవన్ రెడ్డికి కీలక పదవి ఇచ్చిన కేసీఆర్




- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ప్రకటన
- తెలంగాణ భవిష్యత్తు ప్రయోజనాల కోసం జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరినట్లు వెల్లడి
- కరీంనగర్ జిల్లా బాధ్యతలు అప్పగిస్తానన్న కేసీఆర్

బీఆర్ఎస్ పార్టీలో చేరిన జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డికి పార్టీ అధినేత కేసీఆర్ కీలక పదవిని ప్రకటించారు. జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. జగిత్యాలలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ప్రయోజనాల కోసం - మిగతా 2 లో

### కేసీఆర్ జగిత్యాల సభకు హరీశ్ రావు గైర్హాజరు

తెర వెనుక కీలక వ్యూహం!



- ★ చాలా రోజుల తర్వాత జగిత్యాలలో కేసీఆర్ బహిరంగ సభ
- ★ ఈ కీలక సభకు దూరంగా హరీశ్ రావు.. హుటాహుటిన ఢిల్లీకి
- ★ కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయసలహా కోసం పయనం
- ★ ఎమ్మెల్యేల ఫిరాయింపులపైనా న్యాయపరమైన కార్యాచరణకు సన్నాహాలు
- ★ హరీశ్‌తో పాటు వినోద్ కుమార్, వద్దిరాజు రవిచంద్ర కూడా ఢిల్లీకి

చాలా రోజుల విరామం తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మళ్లీ ప్రజల్లోకి వస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత - మిగతా 2 లో

# ప్రభుత్వ భూముల కబ్జాలను అరికట్టండి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.




**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఏప్రిల్ 20:** కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం సర్వే నంబర్ 326,307 లో ఉన్న ప్రభుత్వ భూమిని బస్సు టెర్మినాల్ కోసం,కేంద్రియ విద్యాలయం కోసం,పోలీస్ క్యాంపు కోసం కేటాయించామని ప్రభుత్వం చెపుతుంటే,పత్రికలో వస్తున్నపటికి గతంలో హైడ్రా వచ్చి కూల్చినప్పటికి మళ్ళీ అదే స్థలంలో నిర్మాణాలు సాగుతున్నాయని కావున వెంటనే ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ నేడు జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో సిపిఐ జిల్లా నాయకత్వం జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజులరామారంలోని ప్రభుత్వ భూమిలో గత సంవత్సరంలో హైడ్రా కూల్చి వేసినప్పుడు కొంతకాలం కబ్జాలు ఆగిపోయినప్పటికీ మళ్లీ ఇప్పుడు మొదలయ్యాయని ఈ విషయాలను ఎప్పటికప్పుడు సిపిఐ నాయకత్వం మరియు పత్రికలు స్థానిక రెవెన్యూ అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల గతంలో హైడ్రా కూల్చి వేసినప్పుడు ఏ విధంగా అయితే ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు చెడ్డ పేరు వచ్చిందో,పేద ప్రజలు ఇబ్బంది పడ్డారో అదే సంఘటన మరోసారి పునరావృతమయ్యే అవకాశం ఉంది కాబట్టి అలాంటి సంఘటనలు జరగకుండా పేద ప్రజలు మోసపోకుండా ప్రభుత్వ భూమిని కాపాడడానికి గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని కోరడం జరిగింది. అధికారులు సెలవుల్లో ఉన్నప్పుడు అధికారులు మారినప్పుడు ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని కావున కబ్జాదారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాయిల్ గౌడ్ మండల కార్యదర్శిలు నరేంద్ర ప్రసాద్,రాములు , కృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# నా లక్ష్యం.. నా ధ్యేయం.. డివిజన్ అభివృద్ధి
# శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**నిజం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 20:** శేరిలింగంపల్లి డివిజన్ లో గల కేఎంఆర్ ఎస్టేట్స్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. మొత్తం రూ. 62.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులకు పిఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని అన్నారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తమ ప్రథమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎవీబొూడీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, జిఎం కృష్ణ, డిజిఎం శ్రీహరి, మేనేజర్ సందీప్ కుమార్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కేఎంఆర్ ఎస్టేట్స్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బాబిరెడ్డి, సెక్రటరీ వేణుబాబు, గనస్యం నాగేశ్వరరావు, శ్రీహర్ష, రవికుమార్, పర్వతాలు, సుకుమార్, శ్రీనివాసరావు, గౌతమ్ శ్యామ్, ప్రమోద్, ప్రవీణ్, సుకుమార్, సత్య, అలేఖ్య, అనూష, మౌనిక, లక్ష్మి, ప్రియాంక, మల్లేష్, పవన్, సాయి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



మహబూబాబాద్ జిల్లా కురవి **ఏప్రిల్ 20 నిజం న్యూస్:** కురవి మండలం లో వేసంగి రబీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలును సోమవారం ప్రారంభించడం జరిగింది. మండలం అయ్యగారి పల్లి, కొత్తూరు (సి) ,సిరోలు మండలం ఉప్పరగూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్ , సిరోల్ మండల తాసిల్దార్ పున్నం చందర్ , కురవి మండల తాసిల్దార్ విజయ , ఎంపిడిఓ వీరబాబు ఏవో లు నరసింహారావు, ఛాయాదేవి ,. సిరోలు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి , కురవి మండల అధ్యక్షులు వీర భద్రం మండల సమైక్య అధ్యక్షురాలు స్వరూప పాల్గొని వారి చేతుల మీదుగా ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సోదరులను దృష్టిలో ఉంచుకొని ఐకెపి కొనుగోలు కేంద్రాలు , ప్యాక్స్ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం మధ్య దళారీ వ్యవస్థ లేకుండా తూకాలలో మోసాలు జరగకుండా తరుగు, కమిషన్ లేకుండా రైతుల వద్ద నుంచి నాణ్యత ప్రమాదాలు పాటించి కొనుగోళ్లుచేసిఅట్టి ధాన్యాన్ని ప్రజలకు రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం గా అందించడం చేస్తున్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు సౌకర్యాలను నీడ, వాటర్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ టాయిలెట్స్, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. అదేవిధంగా సెంటర్లకు రవాణా సౌకర్యం రక్షణ వర్షాలు గాని ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తగు జాగ్రత్తలు చర్యలు తీసుకున్న విధానాన్ని పై అధికారులు అందరూ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వో ,జీపీవో ,ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ రామారావు, సులోచన గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి మొగిలిచర్ల సర్పంచ్,ఉప్పరగూడెం సర్పంచ్ సురేష్ , గోపాల్ తండా సర్పంచ్ బిట్టు బూరుగు చెట్టు తండా సర్పంచ్ శివగారు అయ్యగారి పెల్లి సర్పంచ్ జక్కుల మాధవిగారు కొత్తూరు (సి) సర్పంచ్ చిన్ని ,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప కార్యదర్శి మౌనిక కోశాధికారి శారద, గ్రామ పెద్దలు బండి శ్రీను,వేణు, జనార్ధన్ రెడ్డి, వెంకటరెడ్డి, గ్రామ సంఘం అధ్యక్షురాలు,. ఉప సర్పంచులు వార్డు మెంబర్లు రైతు సోదరులు, సెంటర్ నిర్వాహకులు శరత్.సుమ,సంధ్య వివో ఏలు ఉపేంద్ర, స్వప్న, లక్ష్మీ ,కోటమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించని
# ప్రభుత్వ పాపం ఓ విద్యార్థి నిండు ప్రాణం బలి తీసుకుంది

**నిజం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 20:** 95 వేలు కాలేజ్ ఫీజు, 5 వేలు అటెండెన్స్ ఫీజు కట్టాలంటూ ఒత్తిడి బంగారం తాకట్టు పెట్టి బ్యాంక్ లోన్ కోసం తిరిగిన తండ్రి డబ్బులు లేక, కాలేజీ ఫీజు కట్టలేక అవమానభారంతో ఆత్మహత్య చేసుకున్న ప్రణీత్ అనే విద్యార్థి ఫీజు రీయింబర్స్మెంట్ రాక.. అవమానం భరించలేక.. ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య నిరసన తెలిపిన బంధువులు, స్నేహితుల మీద లాఠీ ఛార్జ్ చేసిన పోలీసులు ఉన్నత చదువులు చదువుకోవాలనుకున్న ఆ యువకుడి కలలు కల్లలయ్యాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ రాక.. సొంతంగా ఫీజు కట్టే స్తోమత లేక.. కాలేజీలో ఎదురైన అవమానం భరించలేక ఇంజినీరింగ్ విద్యార్థి బలన్మరణానికి పాల్పడటం రాష్ట్రంలో కలకలం రేపింది శనివారం రాత్రి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరగగా, విద్యార్థి ఆత్మహత్యకు కళాశాల యాజమాన్యమే కారణమంటూ మృతుడి బంధువులు, విద్యార్థి సంఘాల నేతలు ఇబ్రహీంపట్నంలోని శ్రీఇందు ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఆందోళనకు దిగారు కాలేజీ ఎదుట ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులు లాఠీచార్జి చేయడంతో విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేశాయి జగిత్యాల జిల్లా, గొల్లపల్లికి చెందిన మ్యాదరి రమేశ్ హైదరాబాద్ నగరానికి వలస వచ్చి హయతనగర్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో కుటుంబంతో కలిసి నివాసం ఉంటూ ప్రైవేట్ డ్రైవరుగా పనిచేస్తున్నాడురమేష్ కొడుకు ప్రణీత్ (21)కు రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదం జరగడంతో చాలా రోజులపాటు విశ్రాంతిలో ఉన్నాడు. శుక్రవారం కాలేజీకి వెళ్లి తనకు హాల్ టికెట్ ఇవ్వాలని అడ్మినిస్ట్రేటివ్ అధికారి కృష్ణమూర్తి, ఇతర సిబ్బందిని అడగగా 28 శాతమే హాజరు ఉన్నదని. 95 వేలు ఫీజుతో పాటు రూ. 5 వేలు జరిమానా కడితేనే హాల్ టికెట్ ఇస్తామని చెప్పారు కొడుకు ప్రణీత్ చదువుకోసం కోసం తండ్రి రమేష్ స్వగ్రామానికి వెళ్లి అక్కడ బంగారం తాకట్టు పెట్టి బ్యాంక్ నుంచి రుణం తీసుకోవడానికి ప్రయత్నించాడు తనకు ప్రమాదం జరగడంతో కాలేజీకి రాలేకపోయానని, అంత డబ్బు కట్టలేనని, దయచేసి తనకు హాల్ టికెట్ ఇవ్వాలని ప్రణీత్ వేడుకున్నాడు. డబ్బు కడితేనే హాల్ టికెట్ ఇస్తామంటూ సిబ్బంది కరాఖండిగా చెప్పడంతో పాటు ఎదురు మాట్లాడుతావా? అంటూ గదిలో 45 నిమిషాల పాటు నిలబెట్టారుఅంతటితో ఆగకుండా తండ్రికి ఫోన్ చేసి 'శనివారం ఉదయం వరకు కాలేజీకి వచ్చి ఫీజు కట్టాలి.. లేదంటే నీకొడుకు పరీక్షలు రాయడు' అంటూ బెదిరించారు. 'సోమవారం వచ్చి కడతాను.. కాలేజీ ఫీజు కోసమే స్వగ్రామానికి వచ్చాను' అని రమేశ్ వేడుకున్నా శనివారమే రావాలంటూ షరతు విధించారు తనతో కాలేజీ యాజమాన్యం కఠినంగా వ్యవహరించడం, తన తండ్రిని కూడా అవమానించడంతో ప్రణీత్ తీవ్ర మనస్తాపానికి గురై శనివారం రాత్రి తన సోదరి ఇంటికి వెళ్లి ఓ గదిలోకి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ప్రణీత్ ఆత్మహత్య విషయం తెలిసి స్నేహితులు, బంధువులు, విద్యార్థి సంఘాల నేతలు మృతదేహాన్ని ఆదివారం రాత్రి ఇబ్రహీంపట్నంలోని శ్రీఇందు కాలేజీ ముందు ఆందోళనకు దిగగా ఇబ్రహీంపట్నం పోలీసులు విద్యార్థిలపై లాఠి చార్జ్ చేసారు

## కార్మికుడికి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు ఇప్పించిన

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఏప్రిల్ 20:** కుత్బుల్లాపూర్ "కుత్బుల్లాపూర్ సుభాష్ నగర్ ఇండస్ట్రీ ఏరియా లో" ఫ్యాన్ కంపెనీలో గత ఆరు సంవత్సరాల నుండి నాగేశ్వరా రెడ్డి అనే కార్మికుడు కంపెనీ లో పనిచేసేవాడు, కంపెనీ ఓనర్ ఎండి, ఏమి కారణాలు లేకుండా నాగేశ్వరా రెడ్డి, ని ఫ్యాన్ కంపెనీలో నుంచి తీసివేయడం జరిగింది... నాగేశ్వరా రెడ్డి అనే కార్మికుడికి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు "ముప్పై వేల/- 30000/-" రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని ఎన్నిసార్లు అడిగినా నాగేశ్వర రెడ్డి పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు నాగేశ్వరరెడ్డి తనకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడు నాగేశ్వర రెడ్డి కి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు "30 వేల" రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కర్కనాగరాజు కి ఘనస్వాగతం పలికిన ముంబై అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 20:** గ్రేటర్ హైదరాబాద్ ఆల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్కనాగరాజు మూడు రోజుల పర్యటనలో భాగంగా ముంబాయి నగరానికి కుటుంబ సభ్యులతో విచ్చేసిన సందర్భంగా ముంబాయికి చెందిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు (గూ×గూ) , ప్రముఖ అంబేద్కరైట్ మూల నివాసి మాల కర్కనాగరాజు కి సోమవారం దాదర్ లో ఘనస్వాగతం పలికారు. కర్క నాగరాజ్, ఫ్యామిలీ సభ్యుల్ని చైత్యభూమి సాక్షిగా స్థానిక ఎం.టి.బి.ఎఫ్ నాయకులు గాయకులు భీంరత్న మాలజీ, బొమ్మ రాములు మహరాజ్, జర్నలిస్ట్ గుర్రం నరేష్ మహరాజ్, రమేష్ చౌవల్, కర్క ప్రేమ్,మూలనివాసి మాలజీ, బొమ్మ అనిల్ కుమార్ మహరాజ్ ఉన్నారు కల్సి వారికి బుద్ధుడి పంచశీల ఖండువలు కప్పి, ముంబై మహానగరానికి స్వాగతం పలికారు.

## తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కేపిహెచ్బి కాలనీ టిడిపి నాయకులు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 20:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని, కే పి హెచ్ బి 114 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, జే ఎన్ టి యు సర్కిల్ లోని ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి, రమ్యా గ్రౌండ్ వరకు ర్యాలీగా వెళ్ళి కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి, మిఠాయిలు, మజ్జిగ ప్యాకెట్లు పంచినాము మరియు వినాయక గుడి దగ్గర మజ్జిగ, అరటిపండ్లు, పూతరేకులు పంచి పుట్టినరోజు సంబరాలు అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. అనంతరం వసంత నగర్ ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, శివ సత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపికృష్ణ, చిరుమామిళ్ల ఉమ, సుబ్బారావు, జాస్తి రమాదేవి, చంద్రరావు, రామకృష్ణ, దొప్పలపూడి మదన్మోహన్, కిషోర్ కొర్రపాటి, చెరుకూరి రవి, పవన్ మార్ని, దొరబాబు, సాంబశివరావు, ఆనందరావు, కోటి, కొండల్ రావు, విక్రమ్ సింహ, సాయి, మణికంఠ వర్మ, వెంకట్, రాజా, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా జూబ్లీహిల్స్ టీటీడీ టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి నాయకులు





**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 20:** సోమవారం తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఋణ దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ర్యాలీగా ఎన్టీఆర్ భవన్ కు చేరుకొని 76 అడుగుల కటౌట్ కు డ్రోన్లద్వారా పూలాభిషేకం చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, అరవింద్ కుమార్ గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శులు నన్నూరి నర్సిరెడ్డి, తిరునగరి జ్యోత్స్న ఇతర రాష్ట్ర నాయకులు, తెలుగుదేశం కుటుంబసభ్యులతో కలిసి పాల్గొని చంద్రబాబు నాయుడు పాలనలో తెలంగాణ ఎలా అభివృద్ధి చెందింది, హైదరాబాద్-సైబరాబాద్ విస్తరణ ద్వారా నేటి తెలంగాణ యువతకు ఉద్యోగ వ్యాపార అవకాశాలు సృష్టించిన విధానాన్ని నెమరువేసుకోవడం జరిగింది. తెలంగాణ లో సామజిక సమతౌల్యం, వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు సమ న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీ పునర్జీవం అవసరాన్ని ప్రజలకు తెలియపరచాల్సిన అవసరం ఉంది పెద్ది హేమలత కిషోర్.

# ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

- క్రికెట్ బెట్టింగ్ పాల్పడితే ఉపేక్షించేది లేదు- డీఎస్పీ భార్గవి



**నిజం న్యూస్ ఎమ్మిగనూరు, ఏప్రిల్ 20:** ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాను ఎమ్మినూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం స్పెషల్ బ్రాంచ్ పోలీసుల పక్కా సమాచారంతో క్రికెట్ బెట్టింగ్ ముఠా బెట్టింగ్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి భార్గవి మాట్లాడుతూ ఎమ్మినూరు పట్టణానికి చెందిన మహమ్మద్ ఖాజావలి, సిఎండి షరీఫ్, సనాతన రంగాచారి, పెద్ద తుంబలం గ్రామానికి చెందిన పరస్త గౌనే పవన్ కుమార్ అరెస్ట్ చేసినట్లు, ఆదోని చిందిన శివమూర్తి, సిరుగుప్పకు చెందిన పీరా పరారీలో ఉన్నారని తెలిపారు. నిందితులు ప్రత్యేక యాప్ ను ఏర్పాటు చేసుకుని ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్లు బెట్టింగ్ పాల్పడుతున్నారని విచారణలో తేలింది అన్నారు. నిందితుల నుండి 22 లక్షల నగదు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు తెలిపారు. బెట్టింగ్ అలవాటుకు యువత దూరంగా ఉండాలని, బెట్టింగ్ పాల్పడితే జీవితాలు కోల్పోతారని, ఇందులో ఎంతటి వాడినైనా ఉపేక్షించేది లేదన్నారు. కార్యక్రమంలో పట్టణ సిఐ శ్రీనివాసులు, పట్టణ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



**నిజం న్యూస్ చైతన్యపురి ఏప్రిల్,20:** చైతన్యపురి డివిజన్లోని శివాజీ విగ్రహం సమీపంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనీవాసులతో పాటు స్థానిక యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సోదరుడు ఆదిత్య పిలుపు మేరకు బీఆర్ఎస్ యువ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా హిందూ ఐక్యత, సంస్కృతి పరిరక్షణపై చర్చలు జరిగాయి. కార్యక్రమంలో చింటు, జలంధర్, నరేష్, శ్రీధర్, గణేష్, నాగరాజు, మహేష్, సాయి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎం.ఎన్.రెడ్డి కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఏప్రిల్ 20:** కుత్బుల్లాపూర్ డివిజన్లోని ఎమ్.ఎన్.రెడ్డి నగర్ వాసులు ఎదుర్కొంటున్న ఇంటి రిజిస్ట్రేషన్లు మరియు వారి స్థలాలను ప్రొహిబిటెడ్ జాబితా ( నిషేధిత జాబితా) చేర్చడం చేత సుమారు 150 కుటుంబాలు ఇబ్బంది పడుతున్న ఈ సమస్యను శ్రీశైలం గౌడ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు వారి సమస్య పూర్తిగా విన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి వారి ఇంటి స్థలాలు ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చిన స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ ఆ జాబితా నుండి తొలగించేందుకు చర్యలు చేపడతానని తెలిపారు... ఈ కార్యక్రమంలో ఎం.ఎన్.రెడ్డి నగర్ కాలనీల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్, శంకర్, రమేష్,రామణ, సుధాకర్ బాబు,బాలలింగం తదితరులు పాల్గొన్నారు..

## కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 20:** ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం కూకట్పల్లి నందు 27 అడుగుల గరుత్మంతుడు, ఆంజనేయస్వామి, స్వామి వార్ల రాతి విగ్రహాల ఏర్పాటు కార్యక్రమంలో జరగబోయే ఉత్సవాలలో భాగంగా 22-04-2026 బుధవారం రోజున సాయంత్రం 5:00 గంటలకు శ్రీ గరుత్మంతుడు, హనుమద్ మూర్తుల శోభాయాత్ర కార్యక్రమం, 29-04-2026 రోజున ఆంజనేయ స్వామికి, గరుత్మంతుడు స్వామికి ప్రజలందరిచే పాలాభిషేకం, 01-05-2026 రోజున శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి కరకమలములచే ఆంజనేయస్వామికి, గరుత్మంతుడు స్వామికి విరాట్ మూర్తులకు మహా కుంభ ప్రోక్షణ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను వివేకానంద నగర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం బాగ్అమీర్, శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం సుమిత్రానగర్, శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం రామకృష్ణ వీధి వివేకానందనగర్ కాలనీ, శ్రీ మహంకాళి నల్ల పోచమ్మ దేవాలయం ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ లలో స్థానిక దేవాలయాల కమిటీ మెంబర్స్ కి స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ ల కమిటీ మెంబర్స్ కి భక్తులకి ఆహ్వాన పత్రికని అందజేసి కార్యక్రమాలన్నింటికీ వచ్చి సీతారామచంద్రస్వామి, ఆంజనేయస్వామి, గరుత్మంతుడు స్వామి వార్ల ఆశీస్సులు పొందవలసిందిగా మనవి చేసిన మాజీ కార్పొరేటర్ మాధవరం సోమవారం దేవి రంగారావు. ఈ కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి దేవాలయం మాజీ చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు , స్థానిక దేవాలయాల కమిటీ మెంబర్స్, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ ల కమిటీ మెంబర్స్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నిజం
దృష్టి తెలుగు న్యూస్
మంగళవారం 21 - 04 - 2026

# ఆ ఇద్దరి భామల నయా స్ట్రాటజీ!



హీరోయిన్ల పాత్రల్లో ఎన్నో రకాల మార్పులు చోటుచుసుకుంటున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ అంటే కేవలం పెద్ద సినిమాల్లో గ్లామర్ కోసమో? పాటల కోసమో? అనే భావన ఉండేది. కానీ దీపికా పదుకోణే, రష్మికా మందన్నా వంటి అగ్ర కథానాయికలు ఆ మూస పద్ధతిని తాజాగా చెరిపేస్తున్నట్లే కనిపిస్తుంది. కెరీర్ ప్లానింగ్‌లో భారీ కమర్షియల్ చిత్రా లతో పాటు కంటెంట్ ఉన్న చిన్న సినిమాలను , నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ సరికొత్త వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. దీపికా పదుకోణే కెరీర్‌ను గమనిస్తే కమర్షియల్ పాత్రలకు పూర్తిగా దూరం కాకుండా తెలివైన ఆట ఆడుతోంది. ఓవైపు ఆ తరహా పాత్రలకు కమిట్ అవుతూనే? మరోవైపు -గెహ్రాయియాన్-, -పద్మావత్- వంటి ప్రయోగాత్మక చిత్రాల్లోనూ సత్తా చాటిన సంగతి తెలిసిందే. స్టార్ హీరోల సరసనే కాకుండా? కథను మలుపు తిప్పే బలమైన పాత్రల కోసం దీపిక ఫోకస్ చేసి పని చేస్తోంది. ఇది అమ్మడి మార్కెట్ విలువను పెంచడమే కాదు. నటిగా ఆమెలోని విలక్షణతను ప్రపంచానికి చాటి చెబుతోంది. టాలీవుడ్ సంచలనం రష్మిక మందన్నా? కూడా ఇదే బాటలో నడుస్తోంది. -పుష్ప- వంటి కమర్షియల్ సక్సెస్‌ల తర్వాత ఆమె కేవలం భారీ చిత్రాలకే పరిమితం కాకుండా? -మైసా- వంటి యాక్షన్ ఓరియెంటెడ్ రోల్స్ , చిన్న సినిమాల్లోనూ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలకు కమిట్ అవుతోంది. గ్లామర్ కంటే పర్ఫార్మెన్స్‌కే ఎక్కువ మార్కులు పడతాయని గ్రహించిన రష్మిక విభిన్నమైన జోనర్లను ప్రయత్నిస్తోంది. అలా అమ్మడు తన ఇమేజ్‌ను మార్చుకుంటోంది. ఈ నేపథ్యంలో రష్మికకు అన్ని భాషల ప్రేక్షకులలో ఆదరణ పెరుగుతోంది. ఈ నయా స్ట్రాటజీ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం లాంగ్ కెరీర్. గ్లామర్ అనేది ఒక వయసు వరకే పరిమితం. కానీ నటన అనేది దశాబ్దాల పాటు గుర్తింపును ఇస్తుందని నేటి తరం హీరోయిన్లు నమ్ముతున్నారు. చిన్న సినిమాల్లో నటించడం వల్ల నటిగా వారి ప్రతిభకు పదును పెట్టడమే కాదు. కొత్త దర్శకులకు అండగా నిలిచినట్లు అవుతుంది. దీంతో పరిశ్రమలో వారి గౌరవం పెరుగుతుంది. అలాగే ఓటీటీ విప్లవం కూడా హీరోయిన్ల ఆలోచనా విధానంలో మార్పు తెచ్చిందన్నది కాదనలేని నిజం. పెద్ద సినిమాల్లో అతిథి పాత్రల కంటే? చిన్న సినిమాల్లో , వెబ్ సిరీస్‌లలో లీడ్ రోల్స్ వచ్చే గుర్తింపుతో మంచి అవకాశాలు ఒడిసి పట్టుకుంటున్నారు. బాక్సాఫీస్ లెక్కల కంటే ప్రేక్షకులు కంటెంట్‌కే పట్టం కడుతున్నారు. అందుకే స్టార్ హోదా ఉన్నా? రిస్క్ తీసుకొని విభిన్నమైన కథలను ఎంచుకోవడం హీరోయిన్ల ధైర్యానికి - దూరదృష్టికి నిదర్శనం. దీపికా పదుకొణే, రష్మికా మందన్నా? వంటి భామలు సృష్టిస్తోన్న ఈ ట్రెండ్ రాబోయే తరం హీరోయిన్లకు దిక్సూ చిలా మారుతోంది. గ్లామర్ అనేది అలంకారం మాత్రమేనని అసలైన బలం నటనలోనే ఉందని ఈ భామలు నిరూపిస్తున్నారు.

# 61వ ఫెమినా మిస్ ఇండియా ఫినాలేలో నేహా ధూపియా షాకింగ్ కామెంట్స్



ముఖ్యంగా నటి నేహా ధూపియా ఈ వేదికపై చేసిన వ్యాఖ్యలు, ఆమె పంచుకున్న పాత జ్ఞాపకాలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి. అసలు నేహా ఏమన్నారో, ఈ వేడుకలో జరిగిన విశేషాలేంటో ఇప్పుడు చూద్దాం. భూవనేశ్వర్ వేదికగా జరిగిన 61వ ఫెమినా మిస్ ఇండియా 2026 గ్రాండ్ ఫినాలే కళ్లు చెదిరే రీతిలో సాగింది. గోవా సుందరి సాధ్వి సతీష్ సెయిల్ ఈ ప్రతిష్టాత్మక కిరీటాన్ని కైవసం చేసుకోగా, బాలీవుడ్ సెలబ్రిటీల రాకతో ఈ ఈవెంట్ మరింత సందడిగా మారింది. ముఖ్యంగా నటి నేహా ధూపియా ఈ వేదికపై చేసిన వ్యాఖ్యలు, ఆమె పంచుకున్న పాత జ్ఞాపకాలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి. అసలు నేహా ఏమన్నారో, ఈ వేడుకలో జరిగిన విశేషాలేంటో ఇప్పుడు చూద్దాం. డీటెయిలింగ్! భూవనేశ్వర్ వేదికగా మెరిసిన కొత్త 'మిస్ ఇండియా': ఒడిశా రాజధాని భూవనేశ్వర్‌లో జరిగిన 61వ ఫెమినా మిస్ ఇండియా పోటీలు దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ ఫైనల్స్‌లో గోవాకు చెందిన సాధ్వి సతీష్ సెయిల్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించింది. ఇక మహారాష్ట్ర నుంచి వచ్చిన రాజనందిని మొదటి రన్నరప్‌గా నిలవగా, జమ్మూ కాశ్మీర్ భామ అద్వైత రెండో రన్నరప్‌గా నిలిచింది. ఇక విజేతగా నిలిచిన సాధ్వి పేరు సోషల్ మీడియాలో మారుమోగిపోతోంది. ఈ వేడుకకు బాలీవుడ్ సీనియర్ నటి జీనత్ అమన్ కూడా హాజరై, ఇక్కడి భోజనం మరియు ఆతిథ్యం చాలా బాగున్నాయని కొనియాడారు. అదే స్టేజ్‌పై నేహా ధూపియా భావోద్వేగ వ్యాఖ్యలు: బాలీవుడ్ స్టార్ నటి నేహా ధూపియా ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇక భువనేశ్వర్‌లో జరుగుతున్న ఈ ఈవెంట్ గ్రాండ్‌నెస్ చూసి తాను ఆశ్చర్యపోయానని ఆమె తెలిపారు. ముఖ్యంగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. "మళ్ళీ అదే స్టేజ్‌పైకి రావడం నాకు చాలా ఆనందంగా ఉంది.. అసలు నా ప్రయాణం మొదలైందే ఇక్కడ" అంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఇక తాను కూడా ఒకప్పుడు ఇదే వేదికపై నుంచి తన కెరీర్ మొదలుపెట్టానని, ఇప్పుడు మళ్ళీ అదే వాతావరణాన్ని చూడటం తనకి షాకింగ్ అండ్ సర్ప్రైజింగ్‌గా ఉందని ఆమె వ్యాఖ్యానించారు.



# విజయ్, శౌర్యువ్.. మరో 'సర్ప్రైజ్'తో హైప్ ఎక్కించేలా..

హాయ్ నాన్న మూవీతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న శౌర్యువ్ తో విజయ్ కొత్త సినిమా చేయనున్నట్లు కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. ఆ వార్తలపై ఇటీవల క్లారిటీ వచ్చిన విషయం తెలిసిందే.

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే రణబాలి, రౌడీ జనార్దన్ చిత్రాల షూటింగ్స్ లో పాల్గొంటున్న ఆయన.. తాజాగా మరో ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హాయ్ నాన్న మూవీతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న శౌర్యువ్ తో విజయ్ కొత్త సినిమా చేయనున్నట్లు కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. ఆ వార్తలపై ఇటీవల క్లారిటీ వచ్చిన విషయం తెలిసిందే. వైరా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై రూపొందుతున్న ఆ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ ను మేకర్స్ ఇటీవల విడుదల చేశారు. ఆ పోస్టర్ కు "ఇప్పుడు కనిపించే కోపమంతా ఒకప్పటి ప్రేమ" అనే క్యాప్షన్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. పోస్టర్ లో విజయ్ చేతుల్లో నాలుగు పెట్ డాగ్స్ ను పట్టుకుని నడుస్తూ కనిపిస్తుండగా.. ఆయన వెనుక ఏడుగురు వ్యక్తులు ఆయుధాలతో నిలబడటం సినిమాపై ఆసక్తిని పెంచింది. ఆ విజువల్స్ చూస్తే యాక్షన్ తో పాటు భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉన్న కథగా సినిమా ఉండబోతుందనే అర్థమవుతోంది. అయితే సడెన్ గా సినిమాను అనౌన్స్ చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేసిన మేకర్స్.. వెంటనే మరో సర్ప్రైజ్ ఇచ్చారు. "ఈ ఆగ్రహమంతా ఒకప్పుడు ప్రేమే. ఇప్పుడు ప్రతి గాయం, ప్రతి పతనం, ప్రతి విజయం ఒక గర్జనగా మారింది" అంటూ "థట్స్ ఏ రోర్" లిరికల్ వీడియోను విడుదల చేశారు. ఆ పాట పూర్తిగా ఇంగ్లీష్ లిరిక్స్ తో ఉండటం ప్రత్యేకతగా నిలిచింది. ర్యాప్ స్టైల్ లో సాగిన ఆ సాంగ్ యువతను ఆకట్టుకునేలా ఉంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారి హైప్ పెంచుతోంది. హేషమ్ అబ్దుల్ వహాబ్ తన కంపోజిషన్ తో మరోసారి ప్రత్యేకత చాటుకున్నారు. లిరికల్ వీడియోలో ఫస్ట్ లుక్ పోస్టర్ ను పలు యాంగిల్స్ లో చూపిస్తూ సినిమాకు సంబంధించిన టోన్ ను తెలియజేశారు. ఓవరాల్ సాంగ్ సినిమా మీద ఉన్న ఆసక్తి మరింత పెంచింది. "ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమే" అనే క్యాప్షన్ ఆధారంగా చూస్తే.. ప్రేమలో విఫలమైన ఓ యువకుడి జీవిత ప్రయాణం, అతని భావోద్వేగాల మార్పు నేపథ్యంలో సినిమా కథ సాగనున్నట్లు తెలుస్తోంది. హాయ్ నాన్నలో తండ్రీకూతుళ్ల అనుబంధాన్ని హృదయానికి హత్తుకునేలా చూపించిన దర్శకుడు శౌర్యువ్.. ఈసారి పూర్తిగా భిన్నమైన యాక్షన్ జానర్ ఎంచుకున్నట్లు అర్థమవుతోంది. త్వరలోనే మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఆ చిత్రానికి హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ అలెజాండ్రో మార్టినెజ్ పనిచేయడం విశేషం. హీరోయిన్ వివరాలు ఇంకా ప్రకటించలేదు. ఇక విజయ్ దేవరకొండ ప్రస్తుతం నటిస్తున్న ఇతర ప్రాజెక్టుల విషయానికి వస్తే.. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రణబాలి సినిమాలో నటిస్తున్నారు. మరోవైపు, రవికిరణ్ కోలా దర్శకత్వంలో రౌడీ జనార్దన్ చేస్తున్నారు.




# చిరు కోసం 45 ఏళ్ల తర్వాత ఆ స్టార్...!

మెగాస్టార్ చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో భారీ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. మరో వైపు 'విశ్వంభర' సినిమాతో చిరంజీవి ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నారు. వశిష్ట దర్శకత్వంలో రూపొందిన విశ్వంభర సినిమాకు సంబంధించిన వీఎఫ్ఎక్స్ వర్క్ చివరి దశకు చేరుకుంది. ఈ ఏడాదిలోనే సినిమా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇక చిరంజీవి కొత్తగా దర్శకుడు బాబీ దర్శకత్వంలో సినిమాను చేసేందుకు రెడీ అయ్యాడు. వీరిద్దరిదీ హిట్ కాంబో కావడంతో ప్రారంభంకు ముందే అంచనాలు భారీగా పెరిగాయి. పైగా ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో కేవీఎన్ సంస్థ నిర్మించబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన చేసింది. ఇప్పటికే సినిమా ప్రారంభం కావాల్సి ఉన్నా కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతుంది. అయితే ఈ ఏడాదిలోనే మేకింగ్ పూర్తి చేయాలని దర్శకుడు బాబీ బలంగా కోరుకుంటున్నాడు. చిరంజీవి - బాబీ కాంబోలో రెండో మూవీ.... బాబీ ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశాడు, ప్రీ ప్రొడక్షన్ వర్క్ తుది దశకు చేరుకున్నాయి. నటీనటుల ఎంపిక విషయంలో ఇప్పటికే ఒక క్లారిటీకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇలాంటి సమయంలో ఆసక్తికర వార్త ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సీనియర్ స్టార్ నటుడు అనీల్ కపూర్ ను ఈ సినిమా కోసం ఎంపిక చేసే యోచనలో దర్శకుడు బాబీ ఉన్నాడనే వార్తలు వస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు ఆ విషయమై ఎలాంటి క్లారిటీ లేదు. బాలీవుడ్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఒక స్టార్ హీరో సినిమా కోసం అనీల్ కపూర్ ను సంప్రదించారని, అందుకు అనీల్ కపూర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలుస్తోంది. అందుకు గాను అనీల్ కపూర్ అత్యధిక రెమ్యూనరేషన్ కోట్ చేశాడని, ఆ నిర్మాణ సంస్థ ఆ మొత్తంను ఇచ్చేందుకు ఓకే చెప్పడం కూడా జరిగిందని బాలీవుడ్ మీడియా వర్గాల్లోనూ చర్చ జరుగుతోంది. అనీల్ కపూర్ ముఖ్య పాత్రలో చిరంజీవి మూవీ... బాబీ సినిమా అంటే బాలీవుడ్‌లోనూ ఆసక్తి ఉంది. అందుకే చిరు 158 సినిమాకు బాలీవుడ్ కాస్ట్ టచ్ ఇస్తే కచ్చితంగా మంచి ఫలితం ఉంటుంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. దర్శకుడు బాబీ గతంలో చేసిన సినిమాలను పరిశీలిస్తే విలన్ పాత్రలకు, ఇతర పాత్రలకు ప్రాధాన్యత ఎక్కువ ఉంటుంది. అందుకే అనీల్ కపూర్ వంటి బాలీవుడ్ స్టార్ ను ఎంపిక చేయడం వల్ల కచ్చితంగా ఆయనకు అత్యంత ప్రాధాన్యత ఉండే పాత్ర ఇచ్చే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తుంది. బాలీవుడ్‌లో సినిమాకు బిజినెస్ జరగాలి అంటే అనీల్ కపూర్ వంటి స్టార్ ఉండాలి అనేది కొందరి మాట. దర్శకుడు బాబీ మార్కెట్ గురించి ఆలోచించి అనీల్ కపూర్ ను ఎంపిక చేయాలి అనుకున్నాడా లేదంటే ఆయన కథకు అవసరం కనుక ఎంపిక చేయాలి అనుకుంటున్నాడా అనేది తెలియాలి అంటే సినిమా విడుదల అయ్యే వరకు వెయిట్ చేయాల్సిందే. అనీల్ కపూర్ హీరోగా తెలుగు సినిమాతోనే ఎంట్రీ ఇచ్చారు.



1980లో వంశ వృక్షం అనే సినిమాతో అనీల్ కపూర్ హీరోగా మారాడు. మళ్లీ ఇన్నాళ్ల తర్వాత అనీల్ కపూర్ చిరంజీవి మూవీలో కనిపించబోతున్నారు. దాదాపుగా 45 ఏళ్ల తర్వాత అనీల్ కపూర్ టాలీవుడ్ మూవీలో కనిపించబోతున్నారు. ఎన్టీఆర్ డ్రాగన్ మూవీలోనూ అనీల్ కపూర్ నటిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు ఆ విషయమై ఎలాంటి క్లారిటీ లేదు. వాల్తేరు వీరయ్య సినిమా తర్వాత... మెగాస్టార్ చిరంజీవి, బాబీ కాంబోలో ఇప్పటికే వాల్తేరు వీరయ్య సినిమా వచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమా మాస్ ఆడియన్స్‌తో పాటు అన్ని వర్గాల వారిని మెప్పించింది. ముఖ్యంగా అభిమానులు బాస్ ను ఎలా చూడాలి అనుకుంటున్నారో అలాగే చూపించడం జరిగింది. అందుకే వాల్తేరు వీరయ్య విడుదలైనప్పటి నుంచి వీరి కాంబోలో మరో మూవీ అనే వార్తలు వస్తున్నాయి. ఇన్నాళ్లకు మళ్లీ కాంబో రిపీట్ అయింది. ఈ సినిమాను కేవీఎన్ బ్యానర్ నిర్మిస్తున్న కారణంగా ఆలస్యం అవుతూ వస్తోంది. ఇదే బ్యానర్‌లో నిర్మాణం జరిగిన జన నాయగన్ విడుదల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటుంది. అలాగే టాక్సిక్ సినిమాను సైతం ఇదే బ్యానర్ నిర్మించింది. ఈ రెండు సినిమాలు విడుదల సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఈ సినిమాలు విడుదల అయితే తప్ప చిరంజీవి - బాబీ మూవీని వీళ్లు ముందుకు తీసుకు వెళ్లలేరేమో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కానీ ఆ సినిమాలతో సంబంధం లేకుండా అతి త్వరలోనే ఈ సినిమా ప్రారంభం అవుతుందని, ఇదే ఏడాది షూటింగ్ పూర్తి చేస్తారని కొందరు అంటున్నారు. ఏం జరుగుతుందో తెలియాలంటే బాబీ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.